
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# అయిల్‌ఫాం సాగులో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

### నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ మను చౌదరి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**
అయిల్ ఫాంలో ప్రగతిని సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా పని చేయాలని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంబంధితశాఖ అధికారులను హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లాలో అయిల్‌ఫాం సాగు విస్తరణ వ్యవసాయ, ఉద్యాన వన, అయిల్‌ఫెడ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు అయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీపై వివరించాలన్నారు. రైతు సాగు సమస్యలను పరిష్కరిండంతో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి నెల మండలంలోని వ్యవసాయ, ఉద్యాన,అయిల్‌ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లి అయిల్‌ఫాం సాగును ప్రోత్సహించడంతో పాటు రైతు వేదికలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో అయిల్‌ఫాం సాగు పై మంత్రి ప్రత్యేక దృష్టిసారించారని వారి ఆలోచనకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయాలన్నారు. అయిల్ ఫాం సాగులో ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, అయిల్‌ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల తీరుపై ట్రైనీ ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల ఆరా

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



ట్రైనీ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులతో స్థానిక మెప్మా రిసోర్స్ పర్సన్‌లు

మూడు రోజుల పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీని సందర్శించిన ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైనీ ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల బృందం శనివారం నాడు స్థానిక మహిళా సంఘాల తీరుపై ఆరా తీశారు. మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాల యంను సందర్శించి, అక్కడే ఉన్న మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి)లను పలు విషయాలు అడిగితెలు సుకున్నారు. మహిళా గ్రూపుల నిర్వహణ విధానంపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారణ కోసం ఇస్తున్న పలు రుణాల విషయంలో క్షుణ్ణంగా అడిగితెలుసుకున్నారు. మహిళా గ్రూపుల నిర్వ హణలో ఆర్‌పిల పాత్రపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు స్థానిక మెప్మా రిసోర్స్ పర్స న్‌లు మర్కు లావణ్య,స్రవంతి,కవిత, స్వాతి, బాల్‌లక్ష్మి,తరంగిణి,ఆర్.స్రవంతి,రోహిణి,శ్రీలతలు పాల్గొన్నారు.

## ముదిమానిక్ జడ్పీహెచ్‌ఎస్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ

**పుల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ముదిమానిక్ జడ్పీహెచ్‌ఎస్‌ను తనిఖీ చేస్తున్న ఎంఈఓ

మండల పరిధిలోని ముదిమానిక్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చౌటకూరు మండల విద్యాధికారి సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న ఎస్ 1 పరీక్షలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. వార్షిక పరీక్షలు పాటించాల్సిన పద్దతులు, ప్రణాళికలపై సూచించారు. ప్రాథమిక పాఠశాల, ముదిమానిక్‌తండా ప్రాథమిక పాఠశాల, ఎస్ ఇటిక్యాల పాఠశాలలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. ఎంఈఓ వెంట ఆర్‌పిలు ఉన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### -ప్రతి చెరువు, కుంటలో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తాం
### -మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



శనిగరం రాజర్వాయర్‌లో చేప పిల్లలను వదుతులున్న మంత్రి ప్రభాకర్, చిత్రంలో కలెక్టర్ మను చౌదరి

**కోహెడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనవర్గాలకు మరింత న్యాయం చేయడంతో పాటు ఆర్థికంగా ముందుకు తీసుకరావడానికి చేప పిల్లలను గతానికి మించి పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని శనిరంగా రిజర్వాయర్‌లో పూజలు చేసి వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేప పిల్లల పంపణీ విజయవంతం చేయాలన్నారు. గంగపుత్ర, ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగానికి ఉచిత చేప పిల్లల పంపిణీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెరువులు,కుంటలతో పాటు నీటి నిల్వలు ఉన్న చోట కూడా ఉచిత చేప పిల్లలను వదలాలన్నారు. చేపలను అమ్ముకోవడానికి మొబైల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శనిగరం రిజర్వాయర్ వద్ద చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. హైదారాబాద్ పోయే వారు ఇక్కడే చేపలు కొనుక్కొని పోయాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.శనిగరం గెస్ట్ హౌజ్‌ను పురుద్దరణ చేసి టూరిజం అభివృద్ధి చేస్తానని తెలిపారు. మత్స్య సంపద,పశుపోషణ పాలు, కోళ్లపై ఎక్కువ దృష్టిసారించాలన్నారు. అయిల్‌ఫాం, డ్రాగన్‌ఫ్రూట్, చేపల చెరువు,కోళ్ల పెంపకం,ఆవులు,గేదెలు పెంపకంపై రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణా ఇప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. శనిగరం రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గంథ్రాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, సిద్దిపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, నాయకులు కర్ణకంటి మంజులరెడ్డి, మంద ధర్మయ్య, బాలకిషన్, సుధాకర్, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, ఎం.డి.రఫీ, శ్రీకాంత్,రాజమల్లు, శ్రీహరి, ముదిరాజ్ సంఘం నాయకులు, సంబంధితశాఖ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసన సభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు. మెదక్ ఎంట్రన్స్‌లో వెల్‌కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్‌లో కుక్కలు, కోతులు, జంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పిటల్, స్టాఫ్ క్వార్టర్స్, సిబ్బంది వసతి గృహాలు ఎస్టిమేట్స్ సిద్ధం చేయటం, టూరిజం అభివృద్ధి ఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్, హోటల్ కం టూరిజం గెస్ట్ హౌజ్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, మెదక్ చర్చికి సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకొని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని, చర్చి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చర్చి ప్రాంగణంలో సభ్యుల సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. మెదక్ బస్‌స్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బీ బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ ఫూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తిర్చిదిద్దాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధి కారులు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు,ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, దేవాదాయ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు



అంతకు ముందు రామాయంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామాయంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకై కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని దంతేపల్లిలో రజక సంఘం సభ్యులు ప్రతిష్టించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించడంతోపాటు రామాయంపేట ఎస్‌సీ కాలనీ, తొనిగండ్ల, లక్ష్మాపూర్, కాట్రియాల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. తండాలకు తారు రోడ్ల నిర్మాణానికి గాను రూ. రెండున్నర కోట్లు మంజూరు చేయించానని ఆయన పేర్కొన్నారు. సన్నరకం ధాన్యానికి రూ.ఐదు వందల బోనస్ చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వీటిని సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ధానం కొనుగోలు కేంనరదాలు ప్రారంభోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు గ్రామాల్లో పర్యటించగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాత రావు, రమేష్‌రెడ్డి, రామాయంపేట తహశీల్దార్ రజనీకుమారి, పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, సీఈవో పుట్టి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి విప్లవ్‌కుమార్, ముఖ్య సమన్వయకర్త మామిడి సిద్దరాములు, మండల వైస్‌ప్రెసిడెంట్ బండారి కిషన్, ఎస్. రవికుమార్, కోటయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

### -మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి
### -ఎంఎస్‌పి సీనియర్ నేత లింగంపల్లి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**
అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఎస్‌పి సీనియర్ నేత లింగంపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పెర్క పర్శరాములు, సీనియర్ నాయకుడు మల్లిగారి యాదగిరి, మైస రాములు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశారని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్ పోస్టుల్లో 80 శాతం పైగా మాలలకే చెందాయని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్నీ మాలలకు దోచిపెడుతున్నారని అన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీని నిలిపివేయాలన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని, అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదని ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్నీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం సిద్దిపేటలో మాదిగల ధర్మయుద్ద సదస్సును ఈనెల 28న సాయంత్రం 4 గంటలకు వయోల గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి సింధు, ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్, మండల అధ్యక్షుడు ఉబ్బని ఆంజనేయులు, నాయకులు చిట్యాల రవీందర్, బుర్కి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల తరపున ముఖ్యంగా గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, వీరన్న గూడెం, మాంబాపూర్‌ను గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడిదల మండలం గొప్ప వ్యవసాయ భూములను కలిగి ఉందని, చిన్న, సన్నకారు రైతులు, దానిమీద ఆధారపడ్డ వ్యాపారులు, యాజమాన్యాలు జీవనోపాధి సాగిస్తున్నారని, ఈ మండలం మున్సిపాలిటీగా రూపాంతరం చెందితే గణనీయమైన సవాలును ఎదుర్కోవలసి వస్తుందన్నారు. మున్సిపాలిటీ స్థానిక ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి ముప్పు కలిగి భూమి ఒత్తడి పెరిగి అదిక పన్నులు, రెవెన్యూ అడ్డంకులకు దారి తీయవచ్చని, వ్యవసాయ ఆధారిత భూమిని కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్ల నర్సింగరావు, నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, ఎండి. అజార్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని పలు హాస్పిటల్ల సీజ్

### -ఆర్ఎంపి వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి
### -వైద్యాధికారి మధుకర్



ఆర్ఎంపీ ఆసుపత్రిని సీజ్ చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం, బొంతపల్లి, దోమడుగు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న 5 ఆర్ఎంపీ ఆసుపత్రులను సీజ్ చేశామని మండల వైద్యాధికారి మధకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ ఆసుపత్రుల్లో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్ల చేయడం కానీ, ఇతర చికిత్సలను అందించడ, ప్రసవాలు చేయడం, ఆపరేషన్లు చేయడానికి ఎలాంటి అనుమతులు ఉండవని అన్నారు. అయినప్పటికీ కొంత మంది ఆర్ఎంపీ వైద్యులు వారి వారి ఆసుపత్రుల్లో చథేచ్ఛగా చికిత్సను అందిస్తున్నారని తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రులను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ ఆర్ఎంపీ వైద్యులు వారి నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చికిత్సను అందించాలని సూచించారు. లేకుంటే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం, వైద్య సిబ్బంది ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి బదిలీ

### -నూతన కమిషనర్‌గా ఉమామహేశ్వర్ రావు

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి మెదక్ మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటికి ఖమ్మం జిల్లా ఇుగూరు మున్సిపాలిటీలో కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎం ఉమామహేశ్వర్ రావును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వార్డు ఆఫీసర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన

### -మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ ఉద్యోగులు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు వార్డు ఆఫీసర్ జయరాములు పై జరిగిన దాడిని ఖండిస్తూ రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డు అధికారులు నిరసన చేపట్టారు. అంతే కాకుండా స్థానిక మున్సిపల్ కమీషనర్ దేవేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లతో కలిసి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తకోట మున్సిపల్ చైర్మెన్ భర్త అయినటువంటి పొగాకు విశ్వేశ్వర్, అక్కడి మున్సిపల్ మేనేజర్ సమక్షంలోనే అకారణంగా వార్డు ఆఫీసర్ మామిడి జయరాములుపై దాడి చేశారని తెలిపారు. కాగా వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో వార్డు ఆఫీసర్ జయరాములు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలుపై నేను సంతకం చేయను అని చెప్పడంతో, ఆగ్రహంతో నేను చెప్పిన పని చేయవా అంటూ దుర్భాషలాడుతూ చైర్మెన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ వార్డు ఆఫీసర్ జయరాములును అహంకారపూరిత ధోరణితో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో దాడి చేసి తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో వార్డు ఆఫీసర్లందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసినట్లు తెలిపారు. అకారణంగా, అహంకార పూరిత ధోరణితో తోటి వార్డు ఆఫీసర్‌ను కొట్టినటువంటి కొత్తకోట మున్సిపల్ చైర్మెన్ భర్త పొగాకు విశ్వేశ్వర్‌ను చట్టరిత్యా శిక్షించాలని, అతనిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆన్ డ్యూటీలో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**మిరుదొడ్డి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
రైతుల సంక్షేమని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని డిపిఎం రాజయ్య, ఎపిఎం డాకయ్యలు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు సీసీలకు ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం తీసుకవచ్చే రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుతుందన్నారు. కార్యక్రమంలో సీపీ బాలరాజు,ప్రభాకర్,దాస్, వైకుంఠం, సిద్దయ్య, మన్నెమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్

**గజ్వేల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**
విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు, టీచర్లు దృష్టి సారించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు విషయంలో శ్రద్ధ తీసుకునేలా లెక్చరర్స్‌తో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. అందరి ప్రోత్సాహంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు వెంకటరమణ, రాజిరెడ్డి, ప్రకాష్, హాస్టల్ వార్డెన్‌లు దేవిదాస్, కనకయ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# యజమాని తీరుపై రైతుల నిరసన

**నాగల్‌గిద్ద, అక్టోబరు 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో రైతులకు సమాచారం ఇవ్వకుండా వారి డాక్యుమెంట్‌లతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న యాజమాన్యం తీరుపై రైతులు ఆగ్రహంతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గొందిగామ షాపూర్ రైతులు నాగల్‌గిద్దలోని గాయత్రి షుగర్ కంపెనీ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమకు న్యాయం చేస్తామని గతంలో యాజమాన్యం హామి చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అభినందనీయం

### తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి



తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

**ముషీరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** విద్యుత్ నియంత్రణ భవన్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుచేయటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. శనివారం తెలంగాణ ఉద్యమకారులతో కలసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన ఆయన టీఎస్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఛైర్మన్ టి.రంగారావును కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలలో ముందుండి పోరాడిన తెలంగాణ ఉద్యమకారులుగా విద్యుత్ నియంత్రణ భవన్ వద్ద తెలుగుతల్లి విగ్రహం ఏర్పాటు చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా ఆనాటి ఉద్యమ చరిత్రను స్మరించుకున్నారు.

## విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ సమస్యపై పోస్టు కార్డు ఉద్యమం

### -బిఆర్ఎస్ నాయకుడు శ్రీను నాయక్



పోస్టుకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు శ్రీనునాయక్, విద్యార్థులు

**తార్నాక, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని బీఆర్ఎస్ ఓ.యూ విద్యార్థి నాయకుడు శ్రీను నాయక్ ఆరోపించారు. శనివారం హబ్సిగూడలోని ఒమేగా కళాశాలలో విద్యార్థులతో ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ సీఎంకు పోస్టు కార్డులు రాసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలతో యువ వికాస్, టెన్త్ ఫాస్ అయిన వారికి రూ.50వేలు, ఇంటర్ ఫాస్ అయిన వారికి లక్ష రూపాయలను, డిగ్రీ విద్యార్థులకు రెండు లక్షలు, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ.ఐదులక్షలు ఇస్తామని మోస పూరిత హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించారని ఆరోపించారు. విద్యార్థుల ఫీజు బకాయిలను కూడ చెల్లించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. పోస్టుకార్డుల ఉద్యమంతోనైనా ప్రభుత్వం దిగిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ విద్యార్థి నాయకుడు నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

### ధర్మరాజును నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి : గరికిపాటి



గరికిపాటి నరి సింహ్మా రావ్ దంపతులను సత్కరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు నాగ్య

**కంటోన్మెంట్,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** మహాభారతంలో ధర్మరాజును నేటి తరం ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సన్మార్గంలో నడిచి ధర్మాన్ని కాపాడాలని పద్మశ్రీ పురస్కార అవార్డు గ్రహిత ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ గరికిపాటి నరి సింహ్మారావ్ పిలుపునిచ్చారు. దక్షిణ మధ్య రైల్వే లలిత కళాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో నిర్వహించిన మహాభారతంలో ధర్మరాజు పాత్ర ఔచిత్యం అనే అంశంపై నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాగం భావ యుక్తంగా పద్యాలు, స్లోకాలు, గానం చేస్తూ పలువురిని అలరించే విధంగా ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా 2 గ ంటల పాటు రైల్ నిలయం ఆడిటోరియం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మహా భారతంలో ధర్మరాజు తన జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు, తీరుతెన్నులను విషదీకరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య ఐఆర్‌టీఎస్ ప్రిని సపాల్ ఛీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ బి.నాగ్య, మాజీ జనరల్ మేనేజర్ రామక్రిష్ణ, రైల్వే లలిత కళా సమితి ఉపాధ్యక్షులు రవి.పి.పాడి, మాజీ అధ్యక్షులు ఎం.భుజరంగరావ్, నాగేశ్వర్ రావ్,కె.పద్మజా, చాన్ భాషా, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### లైలా పూనావాలా ఫౌండేషన్ పేద బాలికలకు సహకారం



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**నిజాంపేట్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వేదికగా పుణే నగరానికి చెందిన ప్రముఖ దార్మిక సంస్థ లైలా పూనావాలా ఫౌండేషన్ ప్రతిభ కలిగిన పేద బాలికల ఇంజనీరింగ్ కోర్సు ను చదవాలన్న కలను సాకారం చేసేందుకు వారికి స్కాలర్షిప్ రూపంలో 4 సంవత్సరాల కోర్సు రుసుమును అందిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజ్ క్యాంపస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లైలా పూనావాలా ఫౌండేషన్ చైర్‌పర్స న్ పద్మశ్రీ అవార్డు గ్రహీత లైలా పూనావాలా మాట్లాడుతూ ప్రతిభ కలిగి పేదరికంలో మగ్గుతూ ఇంజనీరింగ్ కోర్సు చదవాలన్న కోరికను సాకారం చేసుకోలేక పోతున్న నిరుపేద బాలికలకు చేయూత అందించడం కోసమే తమ సంస్థ లక్ష్యమని అన్నారు. బాలికలకు ప్రతి సంవత్సరం వారివారి స్థితిగతులను బట్టి స్కాలర్షిప్ రూపంలో ఇంజనీరింగ్ చదువుని ప్రోత్సహింస్తోందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీలో ఎంపిక చేసిన 136 మంది బాలికలకి స్కాలర్షిప్ సర్టిఫికెట్స్ అందజేశారు. విఎన్ఆర్ విజెఐఈటి ముఖ్యఅతిథిగా డా.సి.డి.నాయుడు మాట్లాడుతూ ఇంటివంటి కార్యక్రమానికి తమ కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థినులు కూడా ఈ స్కాలర్షిప్ పొందడం ద్వారా తమ ఇంజనీరింగ్ చదువును సాఫీగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లైలా పూనావాలా పౌండేషన్ ట్రస్టీ, ఫిరోజ్ పూనావాలా, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ బి.చెన్నకేశవరావు, అస్మితపాటిల్, మైక్రోసాఫ్ట్, విజ్ఞానజ్యోతి సిఈఓ డా.సంజయ్ కుమార్, కె.శ్రీనివాస్, విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఔషధాన్ని అందించే గొప్ప చరిత్ర నగరానికి ఉంది



ఫార్మాసి పూర్తి చేసిన విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందచేస్తున్న ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబ్రాది

**గన్‌ఫౌండ్రి,అక్టోబర్ 26ప్రభాతవార్త:** దేశంతోపాటు ప్రపంచానికి ఔషాదాన్ని గొప్ప చరిత్ర హైదరాబాద్ మహానగరానికి ఉందని ఉన్నత మండలి విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబ్రాది అన్నారు.నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సరోజని నాయుడు వనిత ఫార్మాసి మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅథితిగా ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబ్రాదితోపాటు ఎగ్జిబిషన్ సొసైటి ఎకానమిక్ కమిటి సభ్యులు,కళాశాల అధ్యాపకులతో పాటు కలిసి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఫార్మాసి విద్యార్థినులకు పట్టభద్రుల గ్రాడ్యుయేషన్ సర్టిపికెట్లతో పాటు అత్యుత్తమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బంగారు పథకాలను అందచేశారు.ఫార్మాడి నుండి 42 మంది,ఎంఫార్మా నుండి 27మంది,బి.ఫార్మానుండి 80మంది విద్యార్థినులు పూర్తి చేసిన విద్యాసంవత్సరానికి పట్టభద్రులయ్యారు. ఈసందర్భంగా ప్రొఫెసన్ లింబ్రాది మాట్లాడుతూ విద్యార్ది దశలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోవడం మంటే ఒక వైలురాయి దాటిన గొప్ప విషయమన్నారు.నాలుగు,ఆరు సంవత్సరాలు చదువు పూర్తి చేసుకుని విజయవంతంగా,బయట ప్రపంచానికి వెళ్తున్న విద్యార్దులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఫార్మాసి గొప్ప కోర్సు అని,మానవజీవన విధానంలో మంచి ఆరోగ్యానికి అవసరమై ఔషదాలను తయారు చేసే నూతన జనరేషన్ అందించిన వనితమహావిద్యాలయ ఫార్మాసి అని కొనియాడారు.తెలంగాణ నెంబర్ వన్ ఫార్మాసి కాలేజీ వనిత మహా విద్యాలయంఅని అన్నారు.విద్యార్థుల విజయం వెనుక అధ్యాపకులు,తల్లిదండ్రుల విజయం కృషి ఎంతో ఉందన్నారు.ఈకార్యక్రమంలో సొసైటి ప్రతినిధులు బి.డాక్టర్ ప్రభాశంకర్,బి.హనుమంత్‌రావు, సురేందర్‌రెడ్డి,ఎస్ఎన్‌విపిఎంవి డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ టి.మమత,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.కె.శ్రీరిషలతోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలపై చర్చించిన ప్రతినిధులు

### - త్వరలోనే పరిష్కరిస్తామన్న కౌన్సిలర్ పద్మారావ్



మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో పార్కులోని సమస్యలపై చర్చిస్తున్న కౌన్సిలర్, ది సిటిజెన్స్ కౌన్సిల్ ప్రతినిధులు.

**నార్సింగి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలపై శనివారం వెంకటేశ్వర కాలనీలో స్థానిక కౌన్సిలర్, ది సిటిజెన్స్ కౌన్సిల్ ప్రతినిధులు చర్చించారు. వీధి దీపాలు సరిగ్గా వెలుగడం లేదని, దోమలు, వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చిందని, వాహన దారుల మితిమీరిన వేగానికి కళ్లెం వేసేలా స్పీడ్ బ్రేకర్లు వేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, రోడ్లపై ఏర్పడిన గోతలకు మరమ్మత్తులు చేయించాలని, పార్కుల నిర్వాహణ తదితర అంశాలపై పలు కాలనీ వాసుల ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్ పద్మారావ్‌కు సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బిట్లు పద్మారావ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, మంచినీరు, భూగర్భ డ్రైనేజి, పార్కులు వంటివి ఏర్పాటు చేయించానన్నారు. మున్సిపల్ పార్కులో ఏర్పడిన కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ తరపున అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో నాకు అండగా నిలిచిన కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పనులు చేయించడం నా విధి అని పేర్కొన్నారు. కౌన్సిలర్ స్పందన పట్ల కాలనీ వాసులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ది సిటిజెన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆరిఫ్ మహ్మద్, ఉపాధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ప్రతినిధులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ రక్ష పరిషత్ జాతీయ అధ్యక్షురాలుగా యమునా పాఠక్



యమునా పాఠక్‌కు నియామకపత్రం అందజేస్తున్న గోపాల్‌రయ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభావార్త:**

పార్టీలకు అతీతంగా హిందువులందరికీ ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం అవిర్భవించిన విశ్వహిందూ రక్ష పరిషత్ జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి యమున పాఠక్ నియమితులయ్యారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు గోపాల్‌రాయ్ ఆమెకు నియామకపత్రం అందజేశారు. అలాగే రాష్ట్ర కమిటీని నియమించి వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మెజార్టీ ప్రజలైన హిందువులు, హిందూదేవత మూర్తులపై దాడులు జరగడం విచారకరమన్నారు. తమసంస్థ ఆధ్వర్యంలో హిందువుల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. హిందువులు ఎదుర్కొంటున్న తీవ్రమైన వివక్ష మరిముఖ్యంగా దక్షిణ ఆసియా ఖండంలో ఎంతో చేదుఅనుభవాలు చవిచూస్తున్న హిందూల దుస్థితిని ఉద్దేశించి వారిపై జరుగుతున్న దమనకాండ అన్ని విధాలుగా అరికట్టేందుకు తమ సంస్థ నడుం బిగించిందన్నారు. అఖిలభారత జాతీయ సంస్థ ఆర్గనైజర్ చెరువు రాంబాబు మాట్లాడుతూ హిందూ సంబంధిత అన్ని అనుబంధ సంస్థలు అటు ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి ,బిజెపి, హిందూ భావజాలం ఉన్న ఏసంస్థతో అయినా సంఘటితమై కలిసికట్టుగా నిబద్దతతో ఐక్యమత్యంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. గడపలోపల కులము ..గడప బయట హిందువులం అనే నినాదంతో ఈసంస్థ ముందుకువెళ్తుందని ప్రతికాలనీ, బస్తీ, గేటెడ్ కమ్యూనిటీలతో సహా హిందూ జేఏసీ ఏర్పరచడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యాక్టర్ వైభవ్ సూర్య, దయానంద్, భవాని, విజయలక్ష్మి, అడ్వకేట్ పార్వతి, అశ్విని ఆనంద్, కమల తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి



పింక్‌వాక్‌లో పాల్గొన్న జస్టిస్ నందా తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:**

మారుతున్న జీవనశైలి, ఒత్తిడి తరత్రా కారణాల వల్ల మహిళలు ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఇటీవల రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయని చిన్న,పెద్ద అనేబేధం లేకుండా అన్ని వయస్సులో వారిలో బయటపడుతుందని కావున రొమ్ము కాన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని హైకోర్టు జడ్జి సురేపల్లి నందా అన్నారు. ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పురసనకరించుకుని రెనోవా సెంచరీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన పింక్ వాక్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా జస్టిస్ నందా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం 2.3 మిలియన్ల కొత్తకేసులతో రొమ్ము క్యాన్సర్ ప్రబలుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వో గ్లోబల్ బ్రెస్ట్ క్యాన్సర్ ఇనిషియేటివ్‌ని ప్రారంభించిందని 2040 నాటికి మరణాలు రేటు సంవత్సరానికి 2.5శాతం తగ్గించి 2.5మిలియన్ల ప్రాణాలను కాపాడేందుకు కృషిచేస్తుందన్నారు. వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ,సకాలంలో రోగ నిర్ధారణ చేయడం, అవగాహన కల్పించడంపై ముమ్మరంగా పనిచేస్తుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన జీవనశైలి కలిగి ఉండటం, ధూమపానం, అల్కహాల్‌వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సివోవో రవీంధ్రనాథ్, అంకాలజి డాక్టర్ శ్రీనివాస్ జూలూరి మాట్లాడుతూ రొమ్ముక్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చాలా ప్రాణాలను కాపాడుకోవచ్చుని ఇందుకు ఎవరికి వారు స్వయంగా పరీక్షించుకోవడం ముఖ్యమన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె.శ్రీనివాస్‌రావు, ఉదయ్ కుమార్, డాఅశ్విన్ పండిట్, డా.నిషిత్ వడ్డెబోయిన, డా.జ్యోతి జోన్నాదుల లతోపాటు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రా చర్యలు భవిష్యత్ తరాలకు ఉపయోగం

### -బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడతున్న రవి కుమార్ యాదవ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:**

హైడ్రా చట్ట వ్యతిరేక చర్యల కాదని నగరంలో భవిష్యత్ తరానికి ఎంతో ఉపయోగడపతుందని హైడ్రాపై సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం హర్షించదగ్గదని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ యాదవ్ అన్నారు. ఈమేరకు శనివారం బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కొన్నేళ్ల కిందట వరకు చెరువులు అటవీ ప్రాంతాలతో పచ్చగా కనిపించేవని ఇప్పుడు నగరంలో జనభా ఊహించని విధంగా పెరగడం, మనిషి స్వార్థం పెరగడంతో ఆప్రాంతాలన్నీ కనుమరుగయ్యాయన్నారు. చెరవులు, ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అనేకమంది అక్రమకట్టడాలు నిర్మించారన్నారు. ఇలాంటి చర్యలవల్ల నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారుకావడంతోపాటు వర్షాలు వస్తే రోడ్లపై నీళ్ల నిలిచి ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందన్నారు. ఇదిఇలానే కొనసాగితే భవిష్యత్‌లో మరింత సమస్య ఏర్పడుతుందన్నారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు అలాంటి సమస్య రాకకుండా సిఎం రేవంత్‌రెడ్డి ముందుగానే గుర్తించి హైడ్రా ద్వారా అక్రమకట్టడాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందాలంటే హైడ్రాచర్యలను ప్రజలకు స్వాగతించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బాలస్వామి, వీరన్న, వెంకన్నగౌడ్, వంశీ, మహేష్, రజియా తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరంలో 29 నుంచి దీపావళి మహోత్సవాలు



జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తికి దీపావళీ మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీనమందిరం ట్రస్టీ శశికళ

**చార్మినార్,అక్టోబరు 26 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో మూడు రోజుల పాటు దీపావళీ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి ట్రస్టీ శశికళ వెల్లడించారు.ప్రతీ సంవత్సరం భాగ్యలక్ష్మీ మందిరంలో ఘనంగా దీపావళీ వేడుకలు జరుగుతాయి.దీపావళీ మహోత్సవాలలో నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందుతారు.దీపావళీ మహోత్సవాలకు మరో రెండు రోజులు మాత్రమే ఉన్నందున చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని అందంగా తీర్చి దిద్దారు.మందిరంలో జరగనున్న దీపావళీ మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్,దక్షిణ మండలం డిసిపిస్నేహ మెహ్రాలకు దీపావళీ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశామని శశికళ తెలిపారు.అక్టోబరు నెల 29వ తేదీన ధంతేరస్,30వ తేదీన నరక చతుర్థశి (చిన్న దీపావళి),31వ తేదీన దీపావళి పండుగను మందిరంలో జరుపుకోన్నామని,దీపావళీ రోజు సాయంత్రం నుంచి భక్తులకు అమ్మ వారిఖజానా పంపిణీ చేయనున్నామని ఆమె తెలియజేశారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని శశికళ తెలిపారు.కాగా దీపావళీపండుగ సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నామని చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.దీపావళీ పండుగ సందర్భంగా గుల్జారాహౌస్, చార్‌కమాన్,కోకరివాడి,షక్కర్‌కోట,ఘాన్సీ బజార్,ఝూలా,బేగంబజార్ ప్రాంతాలలోని మార్కెట్లు కొనుగోలుదారులతో రద్దీగా ఉంటున్నాయి.

### వర్షాలకు పాడైన రోడ్డును ఆధునీకరించాలని వినతి



బండ్లగూడ కార్పోరేషన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో వర్షాలకు పాడైన రోడ్డును మళ్లీ నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

**నార్సింగి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లు పాడైపోయాయని, వాటిని తిరిగి నిర్మించాలని కోరుతూ శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు ప్రశాంత్‌నగర్ కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధి సత్య ఎల్లెంకి మాట్లాడుతూ ప్రశాంత్‌నగర్ కాలనీలోని విజయ లక్ష్మీ గణపతి దేవాలయంకు నిత్యం వందలాది మంది భక్తులు వస్తుంటారని, ఈ ఆలయం ముందున్న రోడ్డంతా వర్షాలకు ధ్వంసం అయ్యిందని, దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిన గోతులమయమైన రోడ్డును ఆధునీకరించాలని ఎమ్మెల్యేను కోరామని పేర్కొన్నారు. వీరి వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ నేనున్నదే ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకని, వీలైనంత త్వరగా సంబంధిత శాఖ అధికారులను పిలిపించి పాడైపోయిన రోడ్డు ఆధునీకరణకు ఎన్ని నిధులు కావాలో? ఎస్టిమేట్ వేయించి పనులు ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కాలనీ వాసులు సంతోషంను వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందిస్తున్నందుకే వరుసగా నాలుగుమార్లు ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సాగర్‌గౌడ్, పాల్గొన్నారు.

### స్విమ్మింగ్ పోటీల విజేతకు ఘన సన్మానం

**నార్సింగి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో మణికొండ మున్సిపల్ వెంకటేశ్వర కాలనీకి చెందిన మహ్మద్ యూనుస్ ఒక స్వర్ణ, రెండు రజత పతకాన్ని సాధించి నిర్వాహకులతో శభాష్ అనిపించుకున్నాడు. 100. మీటర్ల విభాగంలో స్వరం, 200,400.మీటర్ల విభాగంలో రెండు రజత పతకాలు సాధించాడు. ఇతడిని వెంకటేశ్వర కాలనీ ప్రజలు, స్థానిక కౌన్సిలర్ పద్మారావ్‌లు ఘనంగా సత్కరించారు. అనంతరం పద్మారావ్ మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో రాణించి బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇతడిని చూసి యువత స్ఫూర్తి పొందుతారని, చదువులతో పాటు ఆటలకు కూడా నేడు మంచి డిమాండ్ ఉందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఆటల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### గండిపేట కాండ్యూట్‌కు మరమ్మతులు

**నార్సింగి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** గండిపేట జలాశయం నుంచి హైదరాబాద్ నగరానికి ఎలాంటి మోటార్లు వాడకుండానే, కేవలం గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేసే కాండ్యూట్ నుంచి గత దశాబ్ద కాలంగా లీకేజీల కారణంగా పెద్దమొత్తంలో నీరు వృధాగా పారేది. గండిపేట్, కోకాపేట్, మణికొండ, పుప్పాలగూడ, షేక్‌పేట్ ప్రాంతాలలో ఈ లీకేజీలు అధికంగా ఉండేవి. అప్పుడప్పుడు లీకేజీలకు మరమ్మత్తులు చేయించినా త్వరగానే మళ్లీ లీకేజీలు అయ్యేవి. దీంతో అధికారులు కొత్త టెక్నాలజీతో కాండ్యూట్‌కు మరమ్మత్తులు చేసేందుకు శ్రీకారం చుట్టారు. జలాశయం నుంచి నగరానికి నీరు సరఫరా అవుతుండగానే కాండ్యూట్‌కు మరమ్మత్తులు చేయడం ప్రారంభించారు. ఈ పనులను జల మండలి ఎండి అశోక్‌రెడ్డి దగ్గరుండి పర్యావేక్షించారు. జర్మన్ టెక్నాలజీతో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండానే లీకేజీలకు మరమ్మత్తులు చేయవచ్చని, అది మేము చేసి చూపిస్తామని చెన్నై కంపనీ ముందుకు వచ్చింది. 40.రోజుల క్రితం ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్ వద్ద ఉన్న కాండూట్‌కి 10.మీటర్ల దూరం నూతన టెక్నాలజీ ద్వారానే మరమ్మత్తులు చేశారు. ఇది విజయవంతం కావడంతో ఇదే తరహాలో కాండ్యూట్ మొత్తం మరమ్మత్తు చేయాలని జల మండలి అధికారులు పనులు ప్రారంభించారు. ఈ పద్ధతి ద్వారా లీకేజీల సమస్య శాశ్వతంగా పరిష్కారం అయితే నీటి వృధా అరికట్టబడుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

### యాదవులు సామాజిక రంగాల్లో రాణించాలి



బోయిని వెంకటేష్‌యాదవ్‌ను సన్మానించిన యాదవ ప్రముఖులు కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్,బిజెపి గొల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్‌లు

**అప్జల్‌గంజ్,అక్టోబర్ 26ప్రభాతవార్త:** యాదవులు సామాజిక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందనిగ్రేటర్ హైదరాబాద్ యాదవ్ మహాసభ అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్ అన్నారు.జాంబాగ్ యాదవ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోయిని వెంకటేష్‌యాదవ్ జిల్లా కార్యవర్గాన్ని నియమించారు.అందులో భాగంగా వెంకటేష్‌యాదవ్‌తోపాటు మిగతా కార్యవర్గసభ్యులను బిజెపి ఫ్లోర్‌లీడర్ గొంటిశంకర్ యాదవ్,గోల్కొండబిజెపి జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ యాదవులు ఐక్యతంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యా,ఉద్యోగ రంగాలతోపాటు రాజకీయ రంగాలల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు.వెనుకబడిన ఉన్న యాదవులను ఆదుకుంటూ వారిని విద్యవైపుదృషి సారించే విధంగా చూడాలన్నారు.అంతేకాకుండా గ్రేటర్‌హైదరాబాద్‌లోని నియోజకవర్గాలలోని బూత్‌స్థాయి,డివిజన్ స్థాయిలో యాదవ యువత, మహిళా కమిటిలు వేసేందుగాను కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యాదవమహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



ఘాన్సీ బజార్ లో కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**చార్మినార్,అక్టోబరు 26 ప్రభాతవార్త :**

ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చుట్టూ కంచెలు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.పది సంవత్సరాలు నుంచి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని పలు మార్లు సంబంధింత అధికారులకు స్థానిక ప్రజలు మొరపెట్టుకున్నప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయింది.ఘాన్సీ బజార్‌లోని రైలు గాడి వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె లేనందున వాహన దారులు వాహనాలను నడపాలంటేనే సందేహిస్తున్నారు.రాత్రి వేళల్లో చీకటిలో ప్రజలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రక్క నుంచి నడిచి వెళ్లాలంటేనే భయపడుతున్నారు.అసలే ఇక్కడ రహదారులు వెడల్పు తక్కువ దీనికి తోడు రోడ్డు ప్రక్కనే ట్రాన్స్ ఫార్మర్ ఉన్నందున పాఠశాలల విద్యార్థులు,వృద్ధులు భయాంధోళనకు గురివుతున్నారు.వర్షం పడే సమయంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి నిప్పులు పడుతున్నాయని ప్రజలు తెలిపారు. వస్త్రాలు, బంగారం ఆభరణాలకుఘాన్సీ బజార్ ఎంతో ప్రసిదినద గాంచటంతో వేలాది మంది ప్రజలు బట్టలు,బంగారం ఆభరణాలు కొనుగోలు చేయటానికి వస్తున్న సమయంలో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ఇప్పటికైనా సౌత్ జోన్ ఎస్ఈ వెంటనే స్పందించి ఘాన్సీ బజార్‌లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణను వెనక్కు తీసుకోవాలి

### తెలంగాణ మాల యోధులు



ఎస్సీ డెవలప్‌మెంట్ డిప్యూటి డైరెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న తెలంగాణ మాల వారియర్స్

**ముషీరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ వర్గాల మధ్య అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది కాబట్టి వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం తెలంగాణ మాల వారియర్స్‌తో కలసి ఆయన షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్‌మెంట్ డిప్యూటి డైరెక్టర్ కే.కిషన్‌ను కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కల కోసం 2011 డేటాను కాకుండా ఇటీవల చేసిన ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కల డేటాను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల డేటా అయితేనే ప్రస్తుతం ఎవరి జనాభా ఎంత ఉన్నారు స్పష్ట మవుతుందని, అంతే కాకుండా సామాజిక ఆర్థిక పరిస్థితుల స్థితి గతులు కూడా తెలుసుకోవచ్చునని, దీనివల్ల సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు నిధులు కేటాయింపుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల యోధులు బి.సూర్య ప్రతాప్, ఎన్.వికాస్, ఏ.శ్రీనివాస్, జి.సాయిచంద్ర, ఎం.గంగాధర్, బి.సత్యనారాయణ, కే.వి.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుబుక్ ఆఫ్ రికార్డులో నమోదు కోసం 'సంగీత సరస్వతికి నీరాజనం'

**చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త**

రఘు అరికపూడిసేవా ట్రస్ట్, కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎంఎస్.సుబ్బలక్ష్మి 108వ జయంతి వేడుకలను పురస్కరించుకుని తెలుగుబుక్ ఆఫ్ రికార్డులో నమోదు కోసం 'సంగీత సరస్వతికి నీరాజనం' కార్యక్రమం విజయవంతంగా శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయిని, మధురగాయనీ హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు విజయబాబు హాజరవగా రఘు అరికపూడి సేవా ట్రస్ట్ అధినేత డాక్టర్ రఘు అరికపూడి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, కూచిపూడి నాట్యగురువు డాక్టర్ ఎస్‌పి.భారతి, సినీ నిర్మాత డాక్టర్ బద్రీనాథ్, సంఘసేవకులు డాక్టర్ వీరభోగవసంతరాయలు, వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వైఎస్ఆర్.మూర్తి, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధినేత డాక్టర్ మేడిది వెంకటేశ్వరరావు, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, కళానిలయం అధినేతలు సురేందర్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు



కెబిఆర్ పార్క్ నుండి ప్రారంభమైన రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ పింక్ డిఫెండర్ వాక్ థాన్‌ను ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్

## బెల్టు దుకాణాల వినతిపత్రం తిరస్కరణ



చేర్యాల ఎక్సైజ్ కార్యాలయం ముందు వినతిపత్రాన్ని చూపిస్తున్న నాయకులు

**చేర్యాల,అక్టోబర్ 26,ప్రభాతవార్త:** చేర్యాల మున్సిపల్ పరిధితో పాటు గ్రామాల్లో అక్రమంగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం ఇస్తే తిరస్కరించారని బిసి సంక్షేమసమితి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంఛార్జ్ అంబటి అంజయ్యగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సంఘం నాయకుడు మహ్మద్ జహీరుద్దీన్ ఖాన్, కాంగ్రెస్‌పార్టీ బిసి నాయకుడు బండి శ్రీనివాస్‌గౌడ్‌లు ఆరోపించారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బెల్టుదుకాణాలపై వినతిపత్రం ఇస్తామని వెళ్ళడంతో సిఐ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిని తీసుకోమనగా పై అధికారుల ఆదేశాలు ఉంటేనే తీసుకుంటామని అన్నారని తెలిపారు. చేర్యాల మున్సిపల్ పరిధిలోనే సుమారు 35 బెల్టు దుకాణాలు ఉన్నాయని, గ్రామాల్లోనైతే ఉదయం 5 గంటలకే తీసి అర్ధరాత్రి 12 వరకు దుకాణాలు తెరిచే ఉంటున్నా, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేశారు. దీంతో యువత, మధ్యతరగతి కుటుంబాలు మద్యానికి బానిసై రోడ్డునపడుతున్నాయన్నారు. ఇప్పటికైనా పట్టణం తోపాటు గ్రామాల్లో అక్రమంగా బెల్టుదుకాణాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జాతీయ రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు26, ప్రభాతవార్త:** ఎల్కతుర్తి నుండి సిద్ధిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా హుస్నాబాద్ పట్టణకేంద్రంలో జరుగుతున్న రోడ్డువిస్తరణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో జరుగుతున్న పనుల పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. పనులు నత్తనడకన సాగడం వల్ల పట్టణంలోని ప్రజలు, వ్యాపారులు గత 15 రోజులుగా రోడ్డు, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పనులు త్వరగా పూర్తిచేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో పాటు జాతీయ రహదారి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కూరగాయల రైతులు నత్తల నివారణ చర్యలు చేపట్టాలి



కూరగాయల పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**చిన్నకోడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కూరగాయాలు పండించే రైతులు నత్తలు అశించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఉద్యానవన పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పెద్దకోడూరు, చిన్నకోడూరు గ్రామాల్లో టమాట, మిర్చి, చిక్కుడు పంటలను శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ అనితకుమారి, డాక్టర్ ప్రీతం, డాక్టర్ వీరు సురేష్, సందర్శించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటా, చిక్కుడు, మిరప, పంటలను నత్తలు అశించకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.నత్తల నివారణకు చేపట్టే పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేటలో పర్యటించిన కమిషనర్ల బృందం



బయోగ్యాస్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ల బృందం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్ధిపేట మున్సిపాలిటీలో అమలవుతున్న పారిశుధ్య నిర్వహణ తీరును శనివారం 12 మంది మున్సిపల్ కమిషనర్ల బృందం పరిశీలించింది. పట్టణ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో తడి, పొడి, హానికర చెత్త సేకరణ తీరును పరిశీలించారు. బుస్సాపూర్‌లోని రిసోర్స్ పార్కులోని బయోగ్యాస్, బయో మైనింగ్ తీరును, హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలంచారు. సిద్ధిపేట మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ కోసం చేపట్టిన చర్యలు ఆదర్శంగా తీసుకొని తమ తమ మున్సిపాలిటీలో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, రాయకల్, వేములవాడ, ధర్మపురి, నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, రామగుండం కార్పోరేషన్, మెట్టుపల్ల, కోరుట్ల కమిషనర్లు పరిశీలించారు. కాగా సిద్ధిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పారిశుధ్య నిర్వహణ తీరును కమిషనర్ల బృందానికి వివరించారు.

## ఘనంగా మహబూబ్ సుభాని దర్గా ఉత్సవాలు

**రాయికోడ్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాయికోడ్‌లో మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. దర్గాకు దట్టీలు కప్పి పూలమాలలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం కులమతాలకు అతీతంగా చిన్నా పెద్ద తేడా లేకుండా గంధం ఊరేంపును గ్రామంలోని పురవీధుల గుండా నిర్వహించారు. దర్గాకు గంధంతో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు26, ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీలుపెంచి రాష్ట్రంలోని ప్రజలపై ప్రభుత్వం భారం మోపవద్దని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ డిమాండ్‌చేశారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం విద్యుత్‌చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు 200ల యూనిట్లు ఫ్రీగా విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం 200ల యూనిట్ల తర్వాత ఫిక్స్‌డ్ చార్జీలు 10 రూపాయలు ఉండగా, దానిని 50కి పెంచడాన్ని తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు వీలుకాని హామీలిచ్చి ప్రజలను మోసంచేసిందని, కాంగ్రెస్‌కు మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అప్రకటితంగా విద్యుత్ కొరత సృష్టించడంతో పాటు ఈ చార్జీల పెంపు సమంజసం కాదన్నారు. విద్యుత్ వ్యాపారం కాదని, రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే రథచక్రం అన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగం కోసం మిషన్ భగీరథ కార్యక్రమానికి రూ.12 వందలకోట్లు సబ్సిడీ ఇచ్చారని, ఇప్పటి ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేకపోతుందో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజలందరూ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సంపదను పెంచి పేదలకు పంచాలి కాని వారిపై భారం మోపి సంపద పెంచుకోవాలనుకోవడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో పదేళ్లపాటు విద్యుత్ విషయంలో ప్రజలపై ఎలాంటి భారం వేయలేదని గుర్తుచేశారు. విద్యుత్ చార్జీల పెంపుతోనే నాడు తెలంగాణ ఉద్యమం మొదలైందన్న విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.18 వేలకోట్ల భారం మోపాలని చూస్తున్న కాంగ్రెస్ ఆలోచన విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పంచాయతీలలో గాడి తప్పిన ప్రత్యేక పాలన...!?

**అక్కన్నపేట, అక్టోబరు26, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పాలన గాడితప్పిందా అంటే అవును అనే చెప్పాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీలలో పాలకవర్గాల పదవీకాలం పూర్తవడంతో ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే.అయితే ప్రత్యేక అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు సమయపాలన పాటించక పోగా, గ్రామాల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ గ్రామంలో చూసినా ప్రధాన రోడ్లపై చెత్త, చెదారం రోడ్లకిరువైపులా గడ్డి, పిచ్చి మొక్కలు మొలిచి అపరిశుభ్రంగా దర్శనమివ్వడంతోపాటు కొన్ని గ్రామాలలో మురుగునీరు రోడ్లపై చేరి ఖాళీప్రదేశాలలో నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మురుగునీటి గుంతల్లో దోమలు, ఈగలు రాజ్యమేలుతున్నాయి. పారిశుధ్య పనులు చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు స్పష్టమౌతుంది. మొత్తంగా పల్లెల్లో పాలన పడకేయడంతో పందులు, కుక్కలు, కోతులు గుంపులుగుంపులుగా స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు భయటకు వెళ్లేందుకు జంకుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా నిల్వ ఉన్న మురుగునీటిలో ఉన్న చెత్త, పిచ్చిమొక్కల దృశ్యం

### శుభ్రతకు నోచుకోని గౌరవెల్లి...

మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులు గౌరవెల్లిలోనే నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న విషయం తెలిసిందే. అయితే వారు నిర్మించుకున్న ఇండ్లకు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న దారిలో నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. నిర్వాసితులు ఇండ్లలోకి వెళ్లేందుకు అదే మురుగునీటి నుండి వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. దారిలో మురుగునీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పాటు కాలనీవాసులు అందులోనే ప్లాస్టిక్‌వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు తయారై రోడ్డుకిరువైపులా ఉన్న ఇండ్లలోకి రావటంతో నిత్యం అనారోగ్యాలు, విషజ్వరాల పాలవుతున్నట్లు తమగోడును వెళ్లబోసుకుంటున్నారు. గ్రామంలో ఖాళీప్లాట్‌లలో నీరు చేరటంతో దుర్వాసన వస్తోందని, ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నిల్వనీటిని తొలగించి, స్వచ్ఛతకు సహకరించి, అనారోగ్యాల పాలవుతున్న వారిని కాపాడాలని వేడుకుంటున్నారు.


## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి



సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎసిపి సతీష్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సైకిల్‌ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన సైకిల్‌ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారి నుండి తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం అమర పోలీసుల త్యాగాలు ప్రజలకు వివరిస్తూ స్మరించడం కోసమేనన్నారు. విధినిర్వహణలో అమరులైన పోలీసులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారానే ప్రజలకు, పోలీసులకు సత్సంబంధాలు మెరుగుపడుతాయన్నారు. ఈ సైకిల్‌ర్యాలీలో హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, అక్కన్నపేట ఎస్ఐ విజయ్‌భాస్కర్, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లాకార్యదర్శి శ్రీనివాస్, పిఈటిలు ఐలయ్య, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డితో పాటు ప్రజలు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరశైవలింగాయత్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



వీరవైశ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కొంక రాజేశ్వరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సమాజం అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తామని నర్సింలు, రాజేశ్వర్‌లు హామి చేశారు. ఎన్నికల అధికారులుగా సమాజం పెద్దలు శివచంద్ర పాటిల్, మల్లికార్జున్ పాటిల్, సుధాకర్, బస్వరాజ్, జహీరాబాద్ సమాజం అధ్యక్షులు రాజు శెట్కార్, కార్యదర్శి రేకుల్గి సుభాష్, పెద్దలు మడపతి బస్వరాజ్, యంపల్లి నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన అధికారులు

**కంది, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామి పథకంలో నిర్వహించిన పనులను శనివారం అధికారులు పరిశీలించారు. గ్రామాల్లో చేపట్టిన పనులను చీఫ్ క్వాలిటీ కంట్రోలింగ్ అధికారి రామకృష్ణ, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి శ్రీలత, జూనియర్ క్వాలిటీ కంట్రోలింగ్ అధికారి సుభాష్, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి రఘువీర్, జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి బాలరాజు, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, అదనపు ప్రోగ్రాం అధికారి గురుపాదం, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అనురాధ, సాంకేతిక సహాయకులు సుజాత, నరేందర్, రాజు, మక్తల్, పంచాయితీ అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## నేడు హుస్నాబాద్‌లో జాబ్‌మేళా

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు సంబంధించిన టెలికాలర్స్, భాష మార్పు, డాటా ప్రోడీకరించడం, డెస్క్‌టాప్ ఇంజనీరింగ్, జిఐఎస్ ఇంజనీరింగ్ లాంటి విభాగాలలో వారి అర్హతలకు బట్టి ఎంపిక చేసుకుని, శిక్షణనిచ్చి, ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఈ జాబ్‌మేళా సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2వరకు ఉంటుందని ఇందుకు 2020వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు డిగ్రీ, ఆపైన చదువు పూర్తిచేసిన నిరుద్యోగ నియోజకవర్గ యువత హాజరై ఉద్యోగావకాశాలు పొందాలన్నారు.

## కళాకారులను సత్కరించిన మునిసిపల్ చైర్‌పర్సన్



కళాకారులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** హుస్నాబాద్‌కు చెందిన కళాకారులు నటించిన పొట్టేలు సినిమా సందేశాత్మకంగా ఉందని, ఈ సినిమాను ప్రజలు చూసి ఆదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం ఈ సినిమాలో నటించిన కళాకారులు ముక్కెర సంపత్, తాడూరి సురేష్, బోనగిరి రజితలను వారు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతం కళలకు పుట్టినిల్లు అని, సినీపరిశ్రమలో ఈప్రాంత కళాకారులు ఎదగడం అభినందించదగ్గ విషయమన్నారు. అభినందించిన వారిలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాడమిక్ హైట్స్ విజయోత్సవం




విద్యార్థులకు పతకాలను అందించిన సైనా నెహ్వాల్

**అమీన్‌పూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ పాఠశాలల 11వ మెగా కాంపిటేషన్స్ ఈ నెల 1వ తేదీన నిర్వహించడం జరిగింది. దీనిలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ సూనకల్ బీరంగూడ పాఠశాల నుండి 103 మంది విద్యార్థులు వివిధ రకాల పోటీల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా 25 స్వర్ణ పతకాలు, 26 వెండి పతకాలు, 28 రజత పతకాలు సాధించారు. ఉత్సవాల అనంతరం భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని శనివారం అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బీరంగూడ పాఠశాలలో విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సీహెచ్. శ్రీనివాసరావు, ఆర్, శిరీష, ప్రధానోపాధ్యాయులు పరిమళ పాల్గొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. పతకాలు, ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## ఆసుపత్రులను తనిఖీచేసిన డిప్యూటీ డిహెంహెచ్ఓ

**న్యాల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రుల్లోని రికార్డులను పరిశీలించి రోగులు అందచేస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ అంరీత్ రాజ్, డాక్టర్ గణపతి, హెచ్ఈఓ రవికుమార్, మొగులయ్య, ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఎంఎన్‌హెచ్‌పిహెచ్ఎస్, ఆశలు, నర్సులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కొరకు స్థల పరిశీలన



శ్మశానవాటికలో అభివృద్ధి పనుల కొరకు స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనుల చేపట్టేందుకు శనివారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. స్మశాన వాటికలో 10 లక్షల రూపాయలతో సిమెంట్, ఆక్టోగోనల్ పోల్స్ కొరకు స్థలాన్ని పరిశీలించారు. సోమవారం నుంచి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. దీపావళి పండగ రోజు గ్రామస్థులు తమ పితృదేవతల కొరకు చేయనున్న పూజల కొరకు పూజలు చేస్తారని, అందుకు పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఎంతమాలజీ, శానిటేషన్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బల్ల నర్సింగ్‌రావు, కావలి శ్రీరాములు, సుంకు సమ్మయ్య, బేగరి బాలరాజ్, శిరోమణి, కృష్ణ, పీటర్, జాన్ వెస్లీ, ప్రసాద్, బైకన్ నవీన్, ఈర్ల మహేష్, మహమ్మద్ ఖాజా, నర్సింగ్‌రావు, దినేష్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలం బిజి వెంకటాపూర్ గ్రామానికి చెందిన చీకోటి నవ్య వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.21వేల చెక్కును శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల బాబు, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ నరేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ అధ్యక్షుడు రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు మల్లేశం, రామస్వామి, వెంకటేష్, సత్యనారాయణ, భాస్కర్, ఇంద్రసేనా, కొండయ్య, యూత్ నాయకులు వెంకటేష్, గణేష్, రూపేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ విజయవంతం చేయాలి



ఎర్రవల్లిలో స్వేరోస్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మర్కుక్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** ఏడవ స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ ప్రోగ్రాం కో-కన్వీనర్ చిన్నికృష్ణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నికృష్ణ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలోని బెజ్జంకి గ్రామంలో నిర్వహించబోయే ఏడవ జాతీయ స్వేరోస్ మహాసభ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు భిక్షపతి, బాలరాజు, తుమ్మ కృష్ణ, నవీన్, శ్రీకాంత్, సుధాకర్‌రెడ్డి, బిబిపేట్ రాజు, నటరాజు, విక్రమ్, స్వామి, గీసు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకల దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి భిక్షపతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక, సాంస్కృతిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందంతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జడ్జి

**వెల్దుర్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కానికె నీలాద్రి (38) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు కానికె నీలాద్రి మెదక్ కోర్టులో ప్రాసెస్ సర్వర్‌గా పని చేసేవాడు. విషయం తెలిసిన జిల్లా జడ్జి లక్ష్మీశారద శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య నవనీత, కూతురు కావేరి, కుమారుడు అభి ఉన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శుల ఎన్నిక

**సిద్ధిపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం సిద్ధిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధిపేట ఎంపిడిఓ బ్లాక్ కార్యాయలంలో జిల్లా అధ్యక్షులుగా జి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.విజయ్‌కుమార్, కోశాధికారిగా వి.రాంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.డి.ఫహీం, వైస్‌ప్రెసిడెంట్‌లుగా బండి రాజు, డి.రాములు, ఎస్ శ్రీకాంత్,పి.రాజమణి, జాయింట్‌సెక్రటరీగా పి.గణేష్.బి.మహేష్,ఎం.శోభ,అరుణ,అర్గనైజింగ్ సెక్రటరీగా నర్సింలు,యేటి బాబు,పబ్లిసిటి సెక్రెటరీగా బి.సతీష్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా రవి,హరిప్రసాద్,మాధవ్,చక్రపాణి, రజితలు ఎన్నికయ్యారు.ఎన్నికల పరిశీలకులుగా ఎం.డి.మహమ్మద్, జహీరుద్దీన్, దేశరాజు, శ్రీనివాస్‌రావులు వ్యవహరించారు.



## సిసి కెమెరాల కోసం లక్ష రూపాయలు అందజేసిన ఉప్పల వెంకటేష్

**తలకొండపలి, అక్టోబరు 26ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రం లో సిసి కెమెరాలు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తలకొండపల్లి గ్రామ ప్రధాత మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు ఒక లక్ష రూపాయల సిసి కెమెరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కండె జగదీశ్వర్ తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య పెరుమళ్ల ఆంజనేయులు సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య కటికల శేఖర్ మాజీ ఎంపిటిసి జంగయ్య చలిచీమల మల్లేష్ పోతుగంటి మల్లేష్ పేరుమల శ్రీను పొన్నగం టి రవికుమార్ విటల్ పోతుగంటి వెంకటయ్య దశరథ నూకం కోటీశ్వర్ కటికల పాండు కటికెల మధు రొయ్యల యాదయ్య ఇటమోని సత్తయ్య ఇటమోని వెంకటేష్ బొజ్జం మల్లేష్ బొజ్జం మహేష్ శ్రీరాములు మహేష్ ప్రశాంత్ డాక్టర్ రవి దీప్లా కర్ణ పి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీబాలుర, బాలికల పాఠశాలలను సందర్శించిన అధికారులు

**తలకొండపలి, అక్టోబరు 26ప్రభా తవార్త** ఎస్సీ బాలుర వసతిగృ హం మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను మండల అధికారులు ఆకస్మికంగా శనివారం సందర్శించడం జరిగింది. వసతి గృహంలో డైనింగ్ రూం, స్టాక్ రిజిస్టర్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ తనిఖీల్లో శ్రీముత్యాలు మండల ప్రత్యేక అధికారి శ్రీశ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి
### దార లింగం ఏకుల వెంకటయ్య

**నందిగామ, అక్టోబరు 26ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా అందరూ ఏకతాటిపైకి వచ్చి సంఘటితం కావలసిన అవసరం వచ్చిందని నందిగామ అంబేద్కర్ సంఘం నాయకులు ఏకుల వెంకటయ్యలు పిలుపునిచ్చారు. ఈ నెల 27న నాగర్‌కర్నూల్ పివిరావు సభ ప్రాంగణాల్లో జరిగే మాలల ఆత్మ గౌరవ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం శనివారం మండలం లో వారు మాలలను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువగా ఉందని రాజకీయంగా వారిని పట్టించుకోవాలి స్న అవసరం లేదని దుష్ప్రచారం జరుతుందన్నారు. దీనిని అందరూ ఖండించాలన్నారు. అన్నదమ్ముల వలే ఉండే మాల మాదిగల మ ధ్య రాజకీయ పబ్బం గడపడానికి చిచ్చుపెట్టి భారత రాజ్యాంగ సిద్ధాంతాలను కాలరాస్తున్నారని ఇలాంటి దుశ్చర్యలను తిప్పి కొట్టడానికి మాల సోదరులు ముందుకు రావాలన్నారు. ఆదివారం జరిగే హలో మాల చలో నాగర్‌కర్నూల్ మాలల ఆత్మీయ సమ్మేళనానికి అంబేద్కర్ వాదులు మాల ఉద్యోగస్తులు మాల జాతి బిడ్డలు మాల సంఘాల నాయకులు మాల బంధువులు వేలాదిగా తరలివచ్చి మాలాల ఆత్మగౌరవ సభను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రభయ్య ఏకుల జంగయ్య అంజయ్య దార సురుష్ బిసా జంగయ్య ఏకుల రవి గణేష్ పూర్ణం శ్రీకాంత్ సంపత్ పబ్బతి కరుణాకర్ తడకల జంగయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడిగా దన్నారం బాలు




**తలకొండపలి, అక్టోబరు 26ప్రభాతవార్త** కల్వకుర్తి అసెంబ్లీలో బహుజన్ సమాజ్ పార్టీ సన్నాహా సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎట్టి ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న రావడం జరిగింది. నాగన్న మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అన్ని సెగ్మెంట్లో పోటీకి అభ్యర్థులు సిద్దం ఉండాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎన్నికల్లో మన పార్టీ గెలువు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచంద్రర్ బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గా దన్నారం బాలు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి యోసేపు కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జీ ఎట్టి ఆంజనేయులు మరియు సీనియర్ నాయకుడు గడ్డమీది వెంకటయ్య మండల ఇంచార్జీ అధ్యక్షుడు కావలి మహేష్ రమేష్ అనిల్ మహేష్ ప్రవీణ్ దోక్కు రాజు రేణుకా పారిజాతం పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా చంద్రశేఖర్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమీషనర్‌గా బి.చంద్రశేఖర్ నియమితులయ్యారు. 2023 జూలై నుంచి ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి.సాబేర్‌ఆలీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ కమీషనర్ల బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బి.చంద్రశేఖర్‌ను ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమీషనర్‌గా బదిలీ చేయగా ఇక్కడి నుంచి సాబేర్‌ఆలీని నిజాంపేట్‌కు బదిలీ చేశారు. ఈమేరకు సోమవారం కమీషనర్ సాబేర్‌ఆలీ నూతన కమీషనర్ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

### ముగిసిన రంగారెడ్డి జిల్లా బాలికల ఖోఖో శిక్షణ శిబిరం



**తలకొండపలి, అక్టోబరు 26ప్రభాతవార్త** 19వ తేదీనుంచి 27వరకు జెడ్పిహెచ్ఎస్ గట్టుఇప్పలపల్లి పాఠశాల ఆవరణంలో 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనుటకు రంగారెడ్డి జిల్లా బాలికల జట్టుకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 19మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చూపి జిల్లాకు పథకాలు తేవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములయ్య గ్రామపెద్దలు రేణుకరెడ్డి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేష్ సతీష్ హైమద్‌లు పాల్గొన్నారు.

### దీపావళి సంబరాలను దేదీప్యమానం చేయండి

సరైన పార్టీ అవసరాలతో మీ దీపావళి సంబరాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా చేయండి. మీరు పార్టీ బీట్స్ కోసం అన్వేషిస్తున్నా లేదాదీపావళి గెట్ టుగెదర్స్‌లో ఉత్తమంగా కనిపించాలని కోరుకున్నా శామ్‌సంగ్ మద్ద తుతో మరియు సోనీ ప్లేస్టేషన్ సహ మద్దతుతో అమేజాన్.ఇన్‌పై దివాలీ స్టోర్ మీకు అవసరమైన ప్రతిదిఅం దచేస్తోంది.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
### వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా చైర్మెన్ లారెన్స్

**షాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా చైర్మెన్ లారెన్స్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వాలంటరీ అర్గనైజేషన్ సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో 500ఆశోక మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, మహేందర్‌రెడ్డి, రాంచెందర్‌రావు, రమేష్, గోపాల్, సత్తయ్య, కిష్టయ్య, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో రక్తదాన శిబిరం



కళాశాలలో రక్తదానం చేసిన విద్యార్థికి ధృవపత్రం అందచేస్తున్న దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు కళాశాలలో యన్‌సిసి, సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఇండియల్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో విద్యను ఆర్జిస్తున్న 107 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధృవపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి నర్సింహా, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఈసిఈ విభాగాధిపతి యన్ స్‌స్ అధికారి ఆచార్య రజనీష్, గవర్నమెంట్ జనరల్ అసుపత్రి సిబ్బంది డాక్టర్ వెంకట్‌రామ్, మెడికల్ అధికారి రాజు టెక్నికల్ సపోర్ట్ విజయ్ పిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిపల్లిలో పశువైద్య శిబిరం



గాంధాఇపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాంధారిపల్లిలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి చేరుకున్న పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు. రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే రక్త నమూనాను సేకరించినట్లు సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ సౌజన్యరెడ్డి, జూనియర్ వెటర్నరి ఎం సతీష్ కుమార్, ఖాజా సలావుద్దీన్, శివాజీ సురేష్, భూపాల్‌గౌడ్, సిబ్బంది యాదయ్య, బాలరాజ్, సయ్యద్ గోపాల మిత్ర షర్ఫుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

## మహారుద్రాభిషేకం పూజల్లో మాజీ ఎమ్మెల్యే



శేరిదామరగిద్దలో మహారుద్రాభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిదామరగిద్ద గ్రామంలో గ్రామానికి చెందిన మనూర్ సంగారెడ్డి నివాసంలో తమ్ముళూరు శ్రీశ్రీశ్రీ సద్గురు శివానంద చారి అప్పగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన మహారుద్రాభిషేకం పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ పాటిల్, కో-ఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రేమ్ పాటిల్, శేరికర్ శరణప్ప, శివరాజ్, చింతల్ శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు సూర్య ప్రకాష్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

### జారి పడితే నాకేంటి... ఏడుపాయ ఈఓ వింత వైఖరి...

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో ఏడుపాయల్లోకి కొన్ని ప్రాంతాల్లో వరదల మూలంగ పాకూరుపల్లి భక్తులు జారిపడుతున్నా కనీసం ఈఓ పట్టించుకున్న పాపన పోవడం లేదు. కార్యాలయం ఎదురుగా ఈ సంఘటన జరుగుతున్నా ఈఓ కంటి చూపు మేరలో ఉండి కూడా పట్టించుకోలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిలోకి కాళ్లు కదుకునేందుకు శనివారం దిగితే పాకురు పట్టి ఉండటంతో భక్తులు జరిపడుతూ కానవస్తున్నా 10 గజాల దూరంలో ఉన్న ఈఓ తనకేం పట్టనట్లుగా చూసి చూడనట్లు ఉండిపోవడం తగదని భక్తులు హెచ్చరిస్తున్నారు. గాయాలకు గురైన భక్తులు ఓదార్చి నీటిలో పట్టిన పాకురును తొలగించాల్సి ఉండగా ఈఓ అవేమి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని భక్తుల ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



చౌటకూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఉమ్మడ పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రమైన చౌటకూరు, కోర్పోలు గ్రామాల్లో జిల్లా సహకారం మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యవేక్షకులు వంశీగౌడ్, ముదిమాణిక్యంలో సొసైటీ చైర్మన్ మల్లన్నగారి దుర్గారెడ్డి కేంద్రాలను ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, సాధారణ రకానికి 2300, సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయులు గోవర్ధన్, సార గోవర్ధన్ ముదిరాజ్, వర్కల రమేష్, రామాగౌడ్, కైసర్, అత్నూరి రవీందర్, మంగలి మహేష్, తిరుపతిరెడ్డి, ఏఈఓ దత్తురాజ్, గౌని కిరణ్ పాల్గొన్నారు.



## వాలీబాల్ పోటీలకు వివిబిహెచ్ఎస్ క్రీడాకారిణీలు

**ఆమనగల్లు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా టోర్నీకి ఆమనగల్లు పట్టణానికి చెందిన వివేకా విద్యాభారతి పాఠశాలకు చెందిన ఇద్దరు క్రీడాకారిణీలు ఎంపికైనారు. పాఠశాలకు చెందిన రీనాలీసా, తపస్విలు ఈనెల 25న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ స్కూల్ గేమ్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన 68వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన చూపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్) తరపున బరిలో దిగిన ఇద్దరు క్రీడాకారులు మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్టు అయ్యారు. ఈసంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మహముద్‌లు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. క్రీడాకారిణీలు రీనాలీసా, తపస్విలను శాలువాతో సత్కరించి అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ నేడు మా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడానికి దోహద పడిందన్నారు. అభినందన కార్యక్రమంలో పీఈటీలు శంకర్, అంజులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యం
### బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్



కూలీలకు కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్న బిజేపి నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు,రమేష్ కుమార్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, బండపల్లి, ఖానాపూర్ గ్రామాలలో బిజేపి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఖానాపూర్ గ్రామ శివారు లోని పత్తి పోలాలలో పనిచేస్తున్న కూలీలను కలిసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తు వారిచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్బంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ బిజేపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల, ప్రాంతాల, ప్రజలు సంక్షేమంగా ఉన్నారని అన్నారు.మూడవసారి ప్రధానిగా మోడి ప్రజల విశ్వాసం పొంది ప్రపంచం మెచ్చిన నేతగా ఎదిగారని అన్నారు. మోడి చేస్తున్న అభివృద్దిని చూసి జీర్ణించుకోలేకకాంగ్రెస్ కులాల మధ్య, మతాల మద్య చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు ఒక సాగవని అన్నారు. రాహుల్ గాంధి ప్రజాదరణను కోల్పోయారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హిందు దేవాలయాల మీద దాడులు జరగడం అత్యంత భాధకరమని విచారం వ్యక్తంచేశారు. మోడి చేస్తున్న అభివృద్దిని, సుపరిపాలనను చూసి ప్రజలు స్వచ్చందంగా బిజేపి సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు సందీప్‌కుమార్, యువమోర్చా నాయకులు రమేష్ సాగర, నవీన్, గోపాల్‌రెడ్డి, అశోక్, వినోద్ తదితరులు పాల్గోన్నారు.

## హ్యాకథాన్ వర్క్ షాప్, అంతర్గత పోటీలు నిర్వహణ



వర్క్‌షాపు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాలలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హ్యాకథాన్ వర్క్ షాప్ నిర్వహించారు. అలాగే అంతర్గత పోటీలు నిర్వహించారు. ఈసందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి.రాజు మాట్లాడుతూ హ్యాకథాన్ వర్క్ షాప్‌తో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక వేదిక అవుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఎడిషన్, వివిధ సవాళ్ల కోసం సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అభివృద్దిన్ద చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. హార్డ్‌వేర్ ఎడిషన్ విభిన్న సమస్య ప్రకటనల కోసం హార్డ్‌వేర్ ప్రోటోటైప్ల పరిష్కారాలను రూపొందించడం వంటివి కళాశాల స్థాయిలో ప్రదర్శన ఇవాల్సి ఉంటుందన్నారు, కళాశాలలో నిర్వహించిన అంతర్గత పోటీలలో 15 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ, సమన్వయకర్త భాగ్యరెడ్డి, బొడ్డు రఘు, పిఆర్ఓ, హెచ్‌డిఎస్, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోడూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోడూరులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ముదిమాణిక్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ దుర్గరెడ్డి, పుల్‌కల్ తహసీల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,అధికారులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, ఆతుకూరి రవీందర్, మహేష్, అనంత రాములు, భూమిరెడ్డి, కృష్ణ, మల్లేశం, నవీన్, రైతులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌పార్టీ కూటమి ఘన విజయం సాధిస్తుంది
### గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్



**శంషాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** త్వరలో మహారాష్ట్రలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూటమి ఘనవిజయం సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మహారాష్ట్రలోని గచ్చిబౌలి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ఇంచార్జి బెల్లయ్య నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం శంషాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ శివసేన శరత్ పవర్ నేతృత్వంలోని ఎన్సిపి కూటంగా ఏర్పడి శాసనసభ ఎన్నికల బరిలో దిగాయని తెలిపారు. తనకు కేటాయించిన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఆశాజ్యోతి యువ నాయకుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వఏర్పడడం ఖాయమని బెల్లయ్య నాయక్ అన్నారు. అధికారంలో ఉన్న భారతీయజనతాపార్టీ ప్రభుత్వంపై మ హారాష్ట్రలో అధికారంలో ఉన్నకూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా రూపొందించిన ఎన్నికల ప్రణా ళిక ప్రకారం క్షేత్రస్థాయి నుంచితన పథకాన్ని అమలు చేసుకుంటుందని అన్నా రు. ఈ సమావేశంలో లంబాడ హక్కులపోరాట సమితి రాష్ట్రనాయకుడు హను మంతు నాయక్ పాల్గొన్నారు.

## మహాద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**శంషాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుంచి మదనపల్లి తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన మహాద్వారాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి నీలా మోహన్‌నాయక్ 18 లక్షల సొంత నిధులతో నిర్మించిన సేవాలాల్ ముఖద్వారాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడారు.ఇంటి ముందు ముగ్గు ఇల్లాలి గొప్పతనాన్ని చాటుతుందని అదేవిధంగా గ్రామ ముందు ముఖద్వారం గ్రామ ప్రజల గొప్పతనాన్ని చాటుతుందన్నారు. దీనిని నిర్మించిన లీలామోహన్ నాయక్ స్థానిక సర్పంచ్ రవీందర్ నాయక్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ మండల సీనియన్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి దూడల వెంకటేష్‌గౌడ్ గుండాల కృష్ణగౌడ్ దేవరకొండ రమేష్‌యాదవ్ లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు హనుమంతు నాయక్ మదనపల్లి మాజీ ఉపసర్పంచ్ పగడాల ఆంజనేయులు గౌడ్ పూసలపాటి యాదయ్యగౌడ్ గుర్గిళ్ళ రామనాథం జగన్‌గౌడ్ కోటేష్‌గౌడ్ రాజశేఖర్‌రెడ్డి ఆనంద్‌ముదిరాజ్ శ్రీకాంత్‌గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్రాక్టర్ పట్టివేత

**ధారూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఫారెస్ట్ అధికారులు శనివారం పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దెముల్ మండలం మంచన్‌పల్లి గ్రామానికి చెందిన రమేష్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్‌ను తరలిస్తుండగా కోట్పల్లి కూడలి వద్ద వీధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.




## విద్యుత్ ఘాతానికి గురై పాడిగేదె మృతి

**కేశంపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడిగేదె మృతి చెందిన ఘటన శనివారం కేశంపేట మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో చోటుచేసుకుంది. అల్వాల గ్రామానికి చెందిన రైతు భోగ సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిగానే తమ గేదెలను మేపేందుకు గ్రామ పరిసరాల్లోని కాళీ ప్రదేశానికి తీసుకెళ్తుండగా రోడ్డు పక్కనే ఎలాంటి రక్షణ లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలి లక్ష రూపాయల విలువ చేసే పాడిగేదె మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పడిగేదె మృతి చెందడం జరిగిందని ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

## వ్యక్తి అదృశ్యం

**కేశంపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త :** వ్యక్తి అదృశ్యమైన ఘటన కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కానునూర్ గ్రామానికి చెందిన తాళ్లబాల్‌రాజ్‌గౌడ్ (70) శనివారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడని సాయంత్రం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారిని సంప్రదించగా ఎక్కడ కూడా తమ ఆచూకీ లభించలేదని శనివారం సాయంత్రం జజ్బుర్ల మండలంలోని గంగాపూర్ సేజి వద్ద సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో చూశానని ఒక హోటల్ యజమాని తెలిపారని ఆ తర్వాత అక్కడ వెతికినా అచూకీ లభించలేదన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 9010234681కు సమాచారం ఇవ్వాలని కోరారు. కుమారుడు శివశంకర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## పోలీస్‌ప్లాగ్‌డే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు వా ్యసరచన పోటీ నిర్వహిస్తున్న ఎస్ఐ నర్సింహ్మా

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** పోలీస్‌ప్లాగ్‌డే సందర్భంగా పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో ఘట్‌కేసర్ ఎస్ఐ నర్సింహ్మా ఆధ్వర్యంలో విచక్షణతో కూడిన మొబైల్‌ఫోన్ వాడకం, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే రెండు అంశాలపై వ్యాసరచన నిర్వహించగా 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో బహుమతులను ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

## సంగారెడ్డిలో రక్తదాన శిబిరం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు ఉన్నతాధికారి డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి స్వయంగా రక్తదానం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానంతో కలిగే ప్రయోజనలపై ఎస్‌పి వివరించారు. పోలీసు శాఖ పనితీరు, జిల్లా ప్రజల రక్షణలో పోలీసు శాఖ అవలంబిస్తున్న విధానాలపై పట్టణంలోని ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అందు కుంటున్న 350 మంది విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావ్, సంగారెడ్డి, జహీరాబాద్ డిఎస్‌పిలు సత్తయ్య గౌడ్, రామ్‌మోహన్‌రెడ్డి, సైబర్‌సెల్ డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి నరేందర్, డాక్టర్ జ్యోతి, యస్‌బి సైబర్ సెల్ ఇన్స్‌పెక్టర్ రవి, యస్‌బి ఎస్ఐ యాదవరెడ్డి, ఆర్ఐలు రామరావ్, రాజశేఖ ర్‌రెడ్డి, డానియల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లోన బ్లడ్ బ్యాంకు బాధ్యులు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.